


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 12-08-2023 సంపుటి : 04 సంచిక : 302 పేజీలు : 8 వెల : రూ 3-00

# గతంలో అక్కచెల్లెమ్మలను మోసం చేసిన బాబు

**14 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టిన చంద్రబాబు**
**గత ప్రభుత్వ బకాయిలన్నీ నేనే చెల్లించా**
**చంద్రబాబు తీరుతో మోసపోయిన అమాయకులు**
**చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తే నరకమే**
**కోనసీమలో సున్నావడ్డీ పథకం ప్రారంభం**
**9.48 లక్షల సంఘాలకు రూ.1,353.76 కోట్ల చెల్లింపు**
**బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్**







కోనసీమ,ఆగస్ట్11: గత ప్రభుత్వంలో అక్క, చెల్లమ్మలను మోసం చేశారని.. 14 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టారని చంద్రబాబు ప్రభుత్వంపై సిఎం జగన్ విమర్శలు గుప్పించారు. గత సర్కారు బకాయిలు పెట్టి డబ్బును తాము చెల్లించామని చెప్పారు. చంద్రబాబు వల్ల అనేక మంది అమాయకలు మోసపోయారని ఆరోపించారు. దేవుడి దయ వల్ల ఈరోజు మహిళలకు మంచి చేసే వైఎస్సార్ సున్నా వడ్డీ నిధుల విడుదల కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని సీఎం జగన్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ రూ.1,353.76 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. నాలుగో విడదల నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అక్కచెల్లెమ్మల సాధికారిత కోసం అడుగులు వేశామన్నారు. కోటి 5 లక్షల మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలకు దిక్కుతోచడం లేదని.. వారి మైండ్‌లో ఫ్యూజులు ఎగిరిపోయాయంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. 2016లో చంద్రబాబు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు మోసానికి ఏ, బీ గ్రేడ్ సంఘాలన్నీ సీ, డీ గ్రేడ్ కు దిగజారాయన్నారు. ఇంత మంచి పథకాలను గత ప్రభుత్వలా హయాంలో అసలు చూసైనా ఉండరని చెప్పుకొచ్చారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు సామాజిక న్యాయం ఉందా అని ప్రశ్నించారు. మీ బిడ్డల భవిష్యత్ గురించి ఏనాడైనా ఆలోచించారా అని అడిగారు. అలాగే పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం బదులు పెడితే అడ్డుకోవాలని చూశారని, పేదలకు ఇళ్లు కట్టిస్తుంటే కూడా అడ్డుకున్న చరిత్ర చంద్రబాబుది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పేరు చెబితే ఆయన చేసిన మోసాలు, వెన్నుపోటులే గుర్తొస్తాయి తప్పితే.. ఒక్క పథకం కూడా గుర్తుకు రాదని చెప్పారు. బాబు కోసం ఆయన దత్తపుత్రుడు పరుగులు పెడుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు గనుక మరోసారి సీఎం అయితే ప్రజలకు ఏమాత్రం మంచి జరగదని సీఎం జగన్ తెలిపారు. చంద్రబాబు తనకు గిట్టని వారి అంతు చూస్తారని, అందుకే ఆయనకు అధికారం ఇవ్వాలని కోరుతున్నారంటూ విమర్శించారు. చంద్రబాబు దళితులను చీల్చి వారికి నరకం చూపించారన్నారు. మైనార్టీల ఓటు బ్యాంకు కోసం వారికి నరకం చూపిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ఎస్టీలకు చంద్రబాబు ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదని, బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు బెదిరించారన్నారు. అలాగే మొన్నటి పుంగనూరు ఘటన గురించి తెలిసి తాను చాలా బాధ పడినట్లు వెల్లడించారు. ఇలాంటి రాక్షసులకు ఎందుకు సెక్యూరిటీ ఇవ్వాలనిపించిందని చెప్పారు. ఒక రూట్ లో పర్మిషన్ తీసుకొని ఇంకో రూట్ లో వెళ్లాల్సిన అవసరం ఏంటని సీఎం జగన్ ప్రశ్నించారు. 47 మంది పోలీసులకు గాయాలు అయ్యేలా చేశారని.. ఓ పోలీసు అయితే కన్నే పోగొట్టు కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శవ రాజకీయాలకు సైతం చంద్రబాబు వెనుకాడడం లేదని రాబోయే రోజుల్లో నీచ రాజకీయాలు ఎక్కువ చేస్తారని ఆరోపించారు. మీ జీవితాలు, మీ బిడ్డల జీవితాలు ఏమాత్రం బాగుండాలనుకున్న చంద్రబాబుకు ఓటు వేయొద్దని వివరించారు.

# శ్రావణ మాసఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి.




కౌతాళం ఆగష్టు 11 విభారె న్యూస్. భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయండి అని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.శ్రావణమాసం ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, శుక్రవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో క్షేత్ర స్థాయి లో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతతో పాటు బారికేడ్లు, సిసి ఫుటేజ్ కెమెరా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు అనంతరం ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సి.సి ఫుటేజ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ తో పాటు ఆదోని సబ్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 14 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు,విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు.భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు సూచించారు.అంతకుముందు ఉరుకుంద ఈరన్న స్వామి దర్శించుకునేందుకు వచ్చిన జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వారికి ముందుగా ఆలయ పెద్దలు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయం వారు శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమానికి డిఎస్పి శ్రీనివాసులు,తాసిల్దార్ రామేశ్వర రెడ్డి,దేవా తదితరులు పాల్గొన్నారు.

# వెంగళాంపల్లి గ్రామంలో కొత్త రోడ్డు ప్రారంభం

**ప్యాపిలి మండలంలో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ :-డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి దారులన్నీ మంచి రహదారులుగా మారుతున్నాయి. 40 ఏళ్లుగా రోడ్డు కోసం చేసిన వృథా పోరాటం నేడు సీఎం జగన్ , మంత్రి బుగ్గన నాయకత్వంలో మహర్దశగా మారాయి. ప్యాపిలి మండలంలోని వెంగళాంపల్లి గ్రామంలో కొత్తగా 2 కి.మీ మేర రూ.కోటి నిధులతో నిర్మించిన రోడ్డును శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. నేషనల్ హైవే-44 నుంచి వేసిన దారిపై ఆ గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. రిబ్బన్ కటింగ్ తో రోడ్డును ప్రారంభించిన అనంతరం, దానికి సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి బుగ్గన ఆవిష్కరించారు. వెంగళాంపల్లిలో "నా మట్టి-నా దేశం" కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భాగస్వామ్యమయ్యారు. త్యాగధనులను స్మరిస్తూ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ 'జనగణమన' జాతీయగీతమాలపించారు. వెంగళాంపల్లిలోని వైఎస్ఆర్సీపీ నాయకులు బాబు ఇంట్లో గ్రామస్థులను కలిసి వారితో ముచ్చటించి వారి గ్రీవెన్స్ ను స్వీకరించారు.అనంతరం వెంగళాంపల్లి గ్రామ సర్పంచ్ రంగస్వామి ఇంటికి మంత్రి బుగ్గన వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. గ్రామ మహిళలు కొందరు మౌలిక సదుపాయాలన్నీ చక్కగా పూర్తి చేస్తున్నారని, తాగునీటి సమస్య కూడా శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. 3 నెలల్లోగా అందరి సమస్య తీరి ఇంటింటికి నీరందిస్తామని మంత్రి వివరించారు.అంతకుముందు వెంగళాంపల్లి ఊరికి సమీపంలోని చెరువును పరిశీలించారు. రెండు కిడ్నీలు కోల్పోయిన పోదొడ్డి(పోతు దొడ్డి) గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన భరోసానిచ్చారు. ఇప్పటికే తల్లిదండ్రుల్ని కోల్పోవడం, పైగా వారి పిల్లలిద్దరి రెండు కిడ్నీలు కూడా పని చేయని పరిస్థితుల్లో ఉండడాన్ని ఆ చిన్నారుల అవ్వ మంత్రికి వివరించి కాపాడాలని వేడుకున్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రభుత్వం ద్వారా చికిత్సకు ఆదుకుంటామని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.ఊరిబయటవెంగళాంపల్లి చెరువు వద్ద జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులనుఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పర్యటించారు. పనులు వేగంగాపూర్తి చేయాలనిఅక్కడ అధికారులను ఆదేశించారు. 68 చెరువులకు నీళు నింపేపథకం ఈ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివృద్ధి చేసిన చెరువులను త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతులమీదుగా నీరు నింపే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, ప్యాపిలి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంగళాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు


**నిరవధికంగా వాయిదాపడ్డ ఉభయ సభలు**
**అధీర్ రంజన్ సస్పెన్షన్ ఎత్తివేతకు విపక్షం డిమాండ్**



న్యూఢిల్లీ,అగస్టు11:పార్లమెంటు వర్షాకాల సమావేశాలు శుక్రవారంనాడు నిరవధికంగా వాయిదా పడింది. లోక్‌సభ నిరవధిక వాయిదాను స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. జూలై 20న ప్రారంభమైన లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో 17 సార్లు సభ సమావేశమైందని, 44 గంటల 15 నిమిషాలు సభ పనిచేసిందని ఆయన వివరించారు. 20 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, 22 బిల్లులను సభ ఆమోదించినట్టు చెప్పారు. సభాకార్యక్రమాలు సజావుగా సాగేందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అన్ని పార్టీల నేతలు, ఎంపీలకు ఓం బిర్లా కృతజ్ఞతలు తెలిపారు.సభా కార్యక్రమాల్లో భాగంగా జూలై 26న కేంద్రంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని విపక్షాలు ప్రవేశపెట్టగా స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీనిపై మూడు రోజుల పాటు చర్చ జరిగింది. 60 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం మూజువాణి ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. తీర్మానంలో భాగంగా మణిపూర్ హింసతో సహా పలు అంశాలపై అధికార, విపక్ష సభ్యులు తమ వాదనలతో సభను హోరెత్తించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక క్యాటగిరి హోదా కల్పించే విషయమై మోదీ ప్రభుత్వంపై తొలిసారి 2018లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, ఆ తీర్మానం వీగిపోయింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆద్యంతరం రసాభాసగా కొనసాగాయి. అటు రాజ్య సభ, ఇటు లోక్‌సభ ఉభయసభల్లోనూ ఎలాంటి ఫలవంతమైన చర్చ లేకుండానే పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసిపోయాయి. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల అంశం ఉభయసభలను కుదిపేసింది. మణిపూర్ అంశం చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుపట్టడంతో.. ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. విపక్షాల ఆందోళనల నడుమే అధికార పక్షం కొన్ని బిల్లులకు ఏకపక్షంగా ఆమోదముద్ర వేయించుకుంది. ఆఖరి రోజైన శుక్రవారం లోక్‌సభలో కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నాయ కుడు అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్‌పై రభస జరిగింది. రాజ్యసభలోనూ ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దాలపై సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని డిమాండ్‌లు వెల్లువెత్తాయి. శుక్రవారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే అధిర్ రంజన్ చౌదరిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల సభ్యులంతా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను ముందుగా 12 గంటల వరకు, ఆ తర్వాత 12.30 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం కూడా సభలో పరిస్థితి మారకపోవడంతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధిక వాయిదా వేశారు.

# ఆళ్లగడ్డలో ఆగస్టు 13 న నంద్యాల జిల్లా స్థాయి యోగ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

**నంద్యాల జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి**



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ ,ఈనెల 13వ తేదీన ఆళ్లగడ్డ లోని ౧ ః రోడ్, ఆవుల పుల్లారెడ్డి యోగ హాల్ నందు ఉదయం 9 గంటలకు నంద్యాల 2 వ జిల్లా స్థాయి యోగ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి గారు తెలిపారు.ఎంపిక పోటీలను 8-10, 10-12, 12-14,14-16, 16-18, 18-21, 21-25, 25-30, 30-35, 35-45, 45 పై బడిన వయస్సు వారికి బాల బాలికలు మరియు స్త్రీ,పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ బాలకృష్ణ , కార్యదర్శి జూ హనుమంత రెడ్డి తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ రెండో వారం కర్నూలు జిల్లాలో జరగబోయే 48వ రాష్ట్రస్థాయి యోగాసనాల పోటీలకు నంద్యాల జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు.జిల్లా స్థాయి యోగ పోటీలకు వచ్చేవారు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము తెచ్చుకోవలెను. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లను 9866136324, 9440826259 సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

శనివారం 12-08-2023

## ఏం సాధించారని అనుకోవాలి !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఏం సాధించారంటే....ఏమీ లేదనే చెప్పాలి. అధికార, విపక్షం పరస్పరం దుమ్మెత్తి పోసుకున్నారు. ఎవరికి వారు తామే పైచేయి సాధించామని చంకలు గుద్దుకుంటున్నారు. అధికార పక్షాన్ని నిలదీసామని విపక్ష సభ్యుల..విపక్షానికి దిమ్మదిరిగేలా మోడీ సమాధానం ఇచ్చారని అధికార పక్షం చెప్పుకోవడానికి మాత్రమే ఈ సమావేశాలు పనికి వచ్చాయి. యధావిధిగానే ప్రజలు ఇదంతా తమకు సంబంధం లేని వ్యవహారంగా చూస్తూ ఉండిపోయారు. నిజానికి మణిపూర్ హింసాకాండ దేశాన్ని వేడెక్కించింది. రాష్ట్రం తగలబడిపోతుంటే మోదీ సర్కార్ ఏం చేస్తోందని విపక్షాలు నినదించాయి. ఓ వారం పదిరోజులు ఫలానా రూల్ కిందనే చర్చ చేయాలని చెప్పి కాలయాపన చేశారు. అలా మణిపూర్ వ్యవహారం వెనక్కి పోయింది. నిజానికి మణిపూర్‌లో ఏం జరిగిందో కూలంకషంగా సభ ముందు పెట్టడంలో విపక్షాలు పూర్తిగా విఫలం అయ్యాయి. ఈ క్రమంలో దాన్ని వదిలేసి. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మోదీ పార్లమెంట్‌కి వచ్చి మణిపూర్‌పై మాట్లాడాలని డిమాండ్ చేశాయి. సంఖ్యాపరంగా చూస్తే ఈ తీర్మానంతో అధికార ఎన్డీఎకు వచ్చిన నష్టమేమీ లేదు. ఎలాగో ఇది వీగిపోతుందని విపక్షాలకూ తెలుసు. కానీ...మణిపూర్‌లో హింసకు మోదీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని చెప్పేందుకు ఈ అస్త్రాన్ని ప్రయోగించినా..అది పనిచేయలేదనే చెప్పాలి. గట్టిగా విషయం చెప్పే బదులు ఆక్రోశంతో సమస్యన పక్కదారి పట్టేలా చేశారు. రాహుల్ ఆక్రోశమే ఇందుకు నిదర్శనం. ఆయనలో ఆవేశం తప్ప విషయం కానరాలేదు. తన ప్రసంగం కాగానే లోక్‌సభ నుంచి బయటకు వెళ్లడంతో నాన్ సీరియస్‌నెస్ కనిపించింది. మొత్తంగా దీనిపై చర్చ ముగిసిందనిపించారు. తీర్మానం కూడా వీగిపోయిందని ప్రకటించారు. కనీసం ఓటింగ్ సమయంలో సభలో ఉండాలన్న ఇంగితాన్ని కూడా విపక్షాలు ప్రదర్శించలేదు. ఈ అవిశ్వాస తీర్మానంతో విపక్షాలు ఏం సాధించాయన్నది వారికి కూడా పెద్దగా పట్టింపు లేదన్నది అర్థం అయిపోయింది. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం తిరిగి రావడం, ఆయన సభలో రీ ఎంట్రీ ఇవ్వడం అన్నది ఈ సభలో జరిగిందని చెప్పుకోవాలి. రాహుల్ హుందాగా సమస్యను ప్రస్తావిస్తారని అంతా భావించారు. రాహుల్ కాస్త దూకుడు పెంచాడనుకున్నా అందులో పసలేదని తేలిపోయింది. ఆయన దూకుడు తమకే నష్టం చేస్తుందని ఊహించలేక పోయారు. మణిపూర్‌తో భరతమాతను హత్య చేశారని చేసిన వ్యాఖ్యలు...బీజేపీకి వెయ్యేను గుల బలాన్నిచ్చింది. సహజంగానే జాతీయ వాదాన్ని వినిపించే కాషాయ పార్టీకి ఈ కామెంట్స్ మరింతగా కలసి వచ్చాయి. ఇదిలావుంటే ప్రధాని మోదీ కూడా హుందా కోల్పోయారు. చిల్లరగా మాట్లాడి నట్లుగా కనిపించింది. విపక్షంపై దుమ్మెత్తి పోయడానికి ఇంతగా దిగజారాల్సిన అసవరం లేదు. హుందాగా సమస్యలకు సమాధానం చెప్పివుంటే బాగుండేది. పదేపదే కాంగ్రెస్‌ను, వారసత్వ రాజకీయాలను ప్రస్తావిం చడం.. నిందించడం అవసరమా అన్నది ఇకముందయినా గుర్తించాలి. అవిశ్వాస తీర్మానం మాకు కలిసొ చ్చిందని ప్రధాని మోదీ చేసన ప్రకటన అధికార పక్షంలో ఉత్సాహం నింపి ఉండవచ్చు. విపక్షాలకు చురకలు అంటిస్తూనే దేశ ప్రజలు తమకు పూర్తి మద్దతునిస్తున్నారని తనకుతాను ప్రకటించుకున్నారు. అవిశ్వాసం ప్రవేశపెట్టిన ప్రతిసారీ తాము గెలుస్తున్నామని చెప్పినంత మాత్రాన ఓడిపోనట్లు కాదు. సభలో బలం ఉందన్న విషయం సామాన్యులకు తెలుసు. సంఖ్యాపరంగా ఎలాగూ గెలుస్తారు. విపక్ష కూటమి ఎంపీలు వాకౌట్ చేసేంత వరకూ వేచిచూసి ..ఆ తరవాత మణిపూర్‌పై మాట్లాడారు ప్రధాని. ఇది కూడా వ్యూహంలో భాగం అయివుంటుంది. రాహుల్ గాంధీ కాసేపటి వరకూ ఉన్నప్పటికీ ఆ తరవాత సభ నుంచి వాకౌట్ చేశారు. ఎన్‌డీఏకి ఎదురెళ్లడానికి కాంగ్రెస్ బీజేపీ వ్యతిరేక పార్టీలను కూడగడుతోంది. ఈ కూటమికి పునాది కాంగ్రెస్ అని అందరికీ తెలిసిన విషయమే. అందుకే...ఆ పునాదినే కదిలించారు ప్రధాని మోదీ. యూపీఏకి అంతిమ సంస్కారం చేశారని సెటైర్లు వేయడమూ అందులో భాగమే. పైగా...అవినీతి పార్టీలన్నీ కలిసి ఇండియా అని పేరు పెట్టుకుని ఇండియాని ముక్కలు చేశారని మరోసారి జాతీయవాద అస్త్రాన్ని ప్రయోగించారు. మొత్తంగా అవిశ్వాస తీర్మానంతో ఇండియా కూటమి తమకు తాము పరువు తీసుకుంది. మణిపూర్‌పై గట్టిగా పోరాడలేదు. దీనిని బట్టి విపక్ష సభ్యుల్లో సమస్యలపై అవగాహన లేదని,పెద్దగా కసరత్తు చేయలేదని భావించాలి. పార్లమెంట్‌ని దాదాపు 20 రోజులుగా మణిపూర్ అంశం కుదిపేసినట్లుగా కనిపించి నా.. ప్రధాని ప్రసంగంతో దానికున్న తీవ్రతను చల్లార్చారు. ప్రధాని మోదీ కూడా మణిపూర్ హింసాకాండపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే అక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని ప్రకటించారు. దేశ ప్రజలంతా మణిపూర్ మహిళలకు అండగా ఉంటుందనీ భరోసా ఇచ్చారు. అమిత్ షా ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను సమీక్షిస్తున్నారనీ చెప్పారు. అయితే... తెగల మధ్య విద్వేషాలను తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పలేక పోయారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ అల్లర్లకు కాంగ్రెసే కారణమని గతాన్ని తవ్వి తీసిన ప్రధాని మోడీ మరోమారు కాంగ్రెస్‌ను దూషించారు. తాను ఈశాన్య రాష్టాల్లో దాదాపు 50 సార్లు పర్యటించానని చెప్పిన ప్రధాని మోదీ... త్వరలోనే ఆ రాష్ట్రాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి ముందుకెళ్తాయని ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా విపక్షాలు మరోమారు ప్రభుత్వంతో బుద్ది చెప్పించుకున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మణిపూర్ ను, అవిశ్వాస్వాన్ని కలగలిపి సమస్య తీవ్రతను తగ్గేలా చేశారు. మణిపూర్‌పై ఏదో ఒక నిబంధన కింద చర్చించి ఉంటే బాగుండేది. అక్కడి సమస్యలను ప్రధానంగా సభ దృష్టికి తేవడంలో విఫలం అయ్యారు. అలాగే అటు ప్రధాని కూడా సమస్యలపై కించిత్ బాధను వ్యక్తం చేయకుండా విపక్షాన్ని టార్గెట్ చేసి తన పంతం నెగ్గించుకున్నారు. మొత్తంగా ఈ సమావేశాలు మమ అనిపించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శాశ్వతం.

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు.**



కర్నూలు ఆగష్టు 11 విభారె న్యూస్.కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శాశ్వతమని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గురువారం రాత్రి మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పెద్దకడబూరు నందలి హరిజనవాడ నుండి బస్టాండ్ వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సుధాకర్ బాబు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పదని ఎన్నో ప్రాజెక్టులు విద్యాలయాలు వైద్యాలయాలు నిర్మించిందని,మణిపూర్ సంఘటన దేశమంతా అట్టుడికి అక్కడి మెజారిటీ వర్గం వారు కొండ ప్రాంతాలలో నివసించే ఆడవారిని నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి,ఎంతోమంది అమాయకులను హత్య చేసినా పట్టించుకోకుండా మోడీ,అమిత్ షా లు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రెండుసార్లు మణిపూర్ వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కష్టాలను తెలుసుకొని సంఘటన జరిగి 80 రోజులైనా ప్రధానిగా ఉండి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తే మోడీ అమిత్ షా లు అధికార దాహంతో నోరు మెదపడం లేదని మణిపూర్ సంఘటనలు కనిపించడం లేదా అని హిందూ, ముస్లింలను వేరుచేసి ఓట్లు దండుకోవడం తప్ప బిజెపికి పనిలేదని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పాలించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ,పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వాలలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని ప్రకృతి ప్రసాదించిన ఇసుకకు వెలకట్టి అధికార పార్టీ నాయకులు అక్రమంగా కోట్లు సంపాదించుకుంటున్నారని ఇది దోపిడీ రాజ్యం కాదా అని ఇది ప్రజలపై భారమే కదా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ 60 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందంటున్నాడని ప్రధాని మీరు మాట్లాడే ఫోన్లు సాంకేతిక టెక్నాలజీ వ్యవస్థను అభివృద్ధి చేసింది అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని, నేడు సెల్ ఫోన్లు సాధారణ ప్రజలకు అందుబాటులో ఉన్నాయంటే అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ కృషి అని తెలియజేశారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పేదవారికి ఇల్లు కట్టుకొనుటకు మూడు సెంట్లు, వ్యవసాయ భూమి ఐదు ఎకరాలు ఇస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి సెంటు స్థలం చూపించడం లేదని వారి ఇల్లేమో ఎకరాలలో వందల గదులతో నిర్మించుకున్నారని, పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వడం లేదని మన రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ప్రలోభాలు పెట్టే పార్టీలను నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ మీ వెన్నంటి ఉంటుందని హామీ ఇస్తూ,మంత్రాలయం ఇన్చార్జి కే బాబు రావు కొన్ని కారణాల వల్ల రాలేకపోయాడని ఆయన ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఏర్పాటు చేసుకుందామని ఈ సమావేశంలో ఇంత పెద్ద సంఖ్యలో కదలివచ్చిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ 400 రూపాయలు ఉండగా, నేడు ఈ ప్రభుత్వాలు 1200 చేశాయని ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలయిన కర్ణాటక,హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్ ఘడ్,రాజస్థాన్లలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇస్తున్నాయని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తప్పకుండా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని సుధాకర్ బాబు హామీ ఇచ్చారు.అనంతరం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ జిల్లాలో కార్మిక సంఘమైన ఐఎన్టీయూసిని బలోపేతం చేయడమే లక్ష్యమని కార్మికుల సమస్యలు ఏవైనా ఉంటే మాకు తెలియజేయాలని కార్మికుల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని బతుకన్న తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదోని కాంగ్రెస్ కోఆర్డినేటర్లు దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్ప, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, జిల్లా ఓబీసీ చైర్మన్ ఎం కాసిం వలి, ఆలూరు కోఆర్డినేటర్ చిప్పగిరి లక్ష్మీనారాయణ, కర్నూల్ మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారుతీ రావు, ఐఎన్టియుసి నాయకులు ఆనందం, జేమ్స్, పెద్దకడబూరు మండల నాయకులు గుడిసె నరసింహులు, జగతప్ప నాగరాజు,కటిక మహమ్మద్,బోయ మెట్టు లక్ష్మన్న, బొగ్గుల పరమేష్, చింతకుంట తిక్కన్న,బి ప్రసాద్ మొదలగువారు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మేరీ మిట్టి – మేరా దేశ్.

**- ప్రాణత్యాగం చేసిన వీరులందరికీ వందనం.**

**- ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.**



ఎమ్మిగనూరు టౌన్ ఆగష్టు 11 విభారె న్యూస్.మాతృభూమి స్వాతంత్ర్య పరిరక్షణకు, అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులందరికీ వందనమని ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలో పెద్ద పార్క్ నందు మేరి మిట్టి – మేరా దేశ్ (నాభూమి – నాదేశం) కార్యక్రమంలో భాగంగా వీరులకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించి శిలాఫలకాన్ని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణకు విరాళం అందజేసిన ఒంగోలు వాస్తవ్యులు.



శ్రీశైలం ఆగష్టు 11 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో భక్తులకు ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణ కు గాను ఒంగోలు వాస్తవ్యులు హనుమంతరావు రు.1,01,116 లు విరాళాల కేంద్రం సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస రెడ్డికి అందజేశారు. దేవాలయం వారు వీరికి స్వామివారి దర్శనం, శేష వస్త్రము లడ్డు ప్రసాదాలను అందజేశారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని కూడా అందజేశారు.

## ఓటింగ్‌లో పాల్గొననప్పుడు అవిశ్వాసం ఎందుకు?

**విపక్షాల తీరును దుయ్యబట్టిన ఎంపి లక్ష్మణ్**


న్యూఢిల్లీ,అగస్టు11:అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ సమయంలో విపక్షాలు సభలో లేవని.. మరి అలాంటప్పుడు అవిశ్వాసం పెట్టడం దేనికని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ తోక పార్టీలుగా బీఆర్ఎస్ , మజ్లిస్ కూడా వాక్ ఔట్ చేయడం చూశామన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టి చివరి వరకు లేకుండా పారిపోవడం చరిత్రలో బహుశా ఇదే మొదటిసారని అన్నారు. పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్షాలు బొక్క బోర్ల పడ్డాయని, అభాసుపాలయ్యాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న నాటకం ఢిల్లీలో బహిర్గతమైందని, కేసీఆర్కుటుంబ పాలన అంతం చేయడానికి బీజేపీ మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయమని లక్ష్మణ్ అన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండబెట్టడంతో పాటు, ప్రత్యామ్నాయంగా అభివృద్ధి ఎజెండాను ప్రజల ముందు ఉంచుతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాలు అందజేసింది కేంద్ర ప్రభుత్వ సంస్థలు కాదా? ఇదే విషయాన్ని చెబితే ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను ఇప్పటి వరకు నిర్మించి పేదలకు ఇవ్వలేకపోయిన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంటు సభ్యుడిగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి బండి సంజయ్ మాట్లాడారని ఎంపీ లక్ష్మణ్ అన్నారు

## మహిళా ఆరోగ్యం,సాధికారతకు ప్రాధాన్యం

**వాసవీ క్లబ్ సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

సూర్యాపేట,అగస్టు11: మహిళా ఆరోగ్యం,సాధికారతకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా పలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పథకాల అమలులో రాష్ట్రం చాలా ముందుందని చెప్పారు. సూర్యాపేటలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు కార్యక్రమానికి హాజరైన మంత్రి 104 మంది గర్భిణులకు చీరలు, పండ్లు, పూలు పంపిణీ చేసి ఆశీర్వదించారు. అనంతరం మాట్లాడుతూ.. కుల,మత భేదాలు లేకుండా ఇంతమంది పేద మహిళలకు వనిత– వాసవి క్లబ్ ఆధ్వర్యంలోసామూహిక సీమంతాలు నిర్వహించడం అభినందనీయమనిఅన్నారు. మహిళల హక్కులు, గౌరవాన్ని కాపాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కిట్‌తో ఆడబిడ్డలకు పౌష్టికాహారం అందిస్తూ.. కళ్యాణలక్ష్మి కింద ఆడపిల్లల పెళ్లి ఖర్చులు చూసుకుంటూ కుటుంబ పెద్దగా నిలిచారన్నారు.ఇటీవల ఆడబిడ్డల కోసం తెచ్చిన ఆరోగ్య మహిళ పథకం వారీ పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న ప్రేమ, అభిమానాలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలితా ఆనంద్, ఉప్పల ఆనంద్, గుండా శ్రీదేవి, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్, రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, లక్ష్మి, వెంపటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి వాయిదా పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు



దిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. పంజాబ్-హరియాణా హైకోర్టు వాటిని తాత్కాలికంగా నిలిపివేసింది. వాస్తవంగా శనివారం ఈ ఎన్నికలు జరగాల్సి ఉంది.ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రకారం.. మొదట జులై 6 నుంచి జులై 11 మధ్య ఈ ఎన్నికలు జరగాలి. ఆ తర్వాత ఆగస్టు 12న జరుగుతాయని ప్రకటన వెలువడింది. తాజాగా హైకోర్టు ఉత్తర్వులతో మరోసారి ఆ ప్రక్రియ వాయిదాపడింది. సమాఖ్య మాజీ అధ్యక్షుడు, భాజపా ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై కొద్దినెలల క్రితం దేశ అగ్రశ్రేణి మహిళా రెజ్లర్లు లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ ఆరోపణల నేపథ్యంలో డబ్ల్యూఎఫ్ఐ ప్యానెల్‌ను ఐఓఏ రద్దు చేసింది. ఈ క్రమంలోనే కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఐఏఓ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది.ఈ లైంగిక ఆరోపణలపై ప్రస్తుతం బ్రిజ్‌భూషణ్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబం నుంచి ఎవరూ ఈ ఎన్నికల్లో పోటీ చేయరని తెలిపారు.

## అభివృద్ధిని గుర్తించని విపక్షాలు

**మ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండిపాటు**

జయశంకర్ భూపాలపల్లి,అగస్టు11 : అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దూసుకెళ్తుంటే ప్రతిపక్షాలకు ఏం చేయాలో తెలియక బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర మీడియా సమావేశంలో మాట్లాడారు. వివిధ అభివృద్ధి పనులకు రూ.146.55 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మెడికల్ కళాశాలలో హాస్టల్ ఇతర మౌలిక వసతుల కల్పన కోసం 110 కోట్లు, చెక్ డ్యాముల నిర్మాణానికి 16 కోట్లు, రోడ్లు సైడు కాలువలు నిర్మాణానికి 20.55 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుంది. రైతు రుణమాఫీ చేయడం రైతులకు గొప్ప సదవకాశం అన్నారు. రైతు రుణమాఫీ, ఆర్టీసీ వీలినం, వీఆర్ఏల సర్దుబాటు గృహలక్ష్మి పథకం అమలు, బీసీ గురుకుల వృత్తుల వారికి, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సాయంచేస్తుండడంతో ప్రతిపక్షాలకు దిక్కుతోచగా పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.సెప్టెంబర్ మొదటి వారంలో సీఎం కేసీఆర్ పర్యటన ఉంటుందని జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల భవనాలను ప్రారంభోత్సవం చేస్తారన్నారు.

## అమలాపురంలో వైసీపీ ఫ్లెక్సీల వార్

అమలాపురం అమలాపురంలో మంత్రి విశ్వరూప్ కుటుంబంలో ఫ్లెక్సీల వార్ ముదిరింది. మంత్రి కుమారులు వేరువేరుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో మంత్రి విశ్వరూప్ ఫోటో కనిపించలేదు. మంత్రి విశ్వరూప్ కుమారులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ వేరువేరుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శుక్రవారం అమలాపురం సీఎం జగన్ రాకతో భారీగా ఫ్లెక్సీలు. ఏర్పాటు చేశారు. పార్టీ ఆదేశించిన డిజైన్లు కాకుండా సొంత డిజైన్లతో మంత్రి కుమారులు. ఫ్లెక్సీలు పెట్టడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రోటోకాల్ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకపోవడంతో సీఎం పర్యటన పరిశీలకులు తలశిలా రఘురాం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. గత కొంతకాలంగా మంత్రి కుమారులు మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది. మొన్న అమలాపురం ఎంపీ అనురాధ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై వైకాపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. మరల ఇప్పుడు మంత్రి కుమారులు సాక్షాత్తు మంత్రి అయిన తండ్రి ఫోటోనే లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై జిల్లాలో దుమారం. రేగుతున్నది.సీఎం తన ప్రసంగంలో మంత్రి కుమారుడు శ్రీకాంత్ పేర్కొనడం విశేషం.

## వర్షాలకు కూలిన మట్టి మిద్దెలు

**అల్లూరులో మట్టి మిద్దె కూలి వృద్ధురాలు మృతి**

నందికొట్కూరు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని పగిడ్యాల మండలం సంకిరేణి పల్లె ,నందికొట్కూరు మండలం లోని అల్లూరు గ్రామంలో రెండు మట్టి మిద్దెలు కులాయి. గురువారం ఉదయం కురిసిన వర్షానికి మట్టి మిద్దె కూలి అల్లూరు గ్రామానికి చెందిన సావిత్రమ్మ (74) వృద్ధరాలు మృతి చెందింది. మృతురాలు ఉదయం వంటగదిలో వంట చేస్తుండగా మిద్దె పై కప్పు కూలిపోయింది. సంఘటన విషయం తెలుసుకున్న బంధువులు మట్టిలో కూరుకుపోయిన వృద్ధురాలిని కాపాడేందుకు ప్రయత్నం చేశారు .అప్పటికే ఆమె తుదిశ్వాస విడిచారు. ఘటన సమాచారం అందుకున్న నందికొట్కూరు తహశీల్దార్ రాజశేఖర్ బాబు గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సంకిరేణి పల్లె గ్రామానికి చెందిన కమ్మగిరయ్య ఇంటి పైకప్పులు కూలిపోయినట్లు బాధితులు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని బంధువులు కోరారు.

### శ్రీశైలం డ్యామ్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల

పాల్గోన్నల ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ శ్రీశైలం స్థానిక శ్రీశైలం డ్యాం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఏపీ జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి , నందికొట్కురు శాసన సభ్యులు ఆర్థర్ నీటిని విడుదల చేసారు. ఈ సంధర్భంగా ఏపీ జలవన రుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభా కర్ రెడ్డి మాట్లాడు తూ..ఈ రోజు రైతు సోదరులకు శుభదినం.. పోతిరెడ్డిపాడు గేట్లు ద్వారా నీటిని విడుదల చేయడం ద్వారా బానకచర్ల క్రాస్ నుండి వెలుగోడు రిజర్వాయర్,కుందూ,కేసి కెనాల్, ఎస్సార్బిసి, కాల్వలకు నీటిని విడుదల చేయడం వల్ల ఈ ప్రాంత రైతులకు సాగునీటి కష్టాలు తీరనున్నాయని అన్నారు.

# మెగాస్టార్ చుట్టూ ఏపీ రాజకీయం



విజయవాడ, ఆగస్టు 11, మెగాస్టార్ చిరంజీవి చుట్టూ ఏపీ రాజకీయం తిరుగుతోంది. ఏపీ ప్రభుతవ్వంపై మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.పిచ్చుకపై బ్రహ్మాస్త్రం అన్నట్లు సినీ ఇండస్ట్రీపై రాజకీయ నాయకుల దాడి ఏంటి అని మెగాస్టార్ చిరంజీవి ఏపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తెలిసిందే. అంతేకాదు ప్రత్యేక హోదా, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని అంతేగానీ సినీ హీరోల రెమ్యునరేషన్‌లపై రాజ్యసభలో ప్రస్తావించడం ఏంటని చిరంజీవి నిలదీశారు. సినీ పరిశ్రమ ద్వారా ఎంతో మందికి ఉపాధి కలుగుతోందని చెప్పుకొచ్చారు. తాను సినిమా..రాజకీయాలు రెండు చూసానని గుర్తు చేసారు. మెగాస్టార్ చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలపై రాజకీయంగా దుమారం కొనసాగుతుంది. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యల్లో తప్పేముందని పలువురు నేతలు మద్దతుగా నిలుస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవిపై వస్తున్న విమర్శలను మెగా అభిమానులు, జనసేన పార్టీ నేతలు ఖండించడంలో అతిశయోక్తి ఏమీ లేదు. మెగాస్టార్ చెప్తే వినే స్థితిలో తాము లేమని మంత్రులు చెప్తున్నారు. మరికొందరైతే చిరంజీవి ఇచ్చేటువంటి పకోడి ఐడియాలు తమకు అవసరం లేదని అంటున్నారు.చిరంజీవి ఇచ్చే సలహాలు అన్నీ వైసీపీ ప్రభుత్వానికి కాదు తమ్ముడు పవన్ కల్యాణ్‌కు చెప్పుకోవాలంటూ హితవు పలుకుతున్నారు. ఇదిలా ఉంటే మెగాస్టార్ చిరంజీవిపై మంత్రులు, వైసీపీ నేతలు ఇస్తున్న కౌంటర్లపై మెగా అభిమానులు, జనసేన నేతలు ఖండిస్తున్నారు. అంతేకాదు చిరంజీవిని తమ వాడంటే తమవాడన్నట్లుగా అటు జనసేన ఇటు టీడీపీ నేతలు పోటీ పడుతున్నారు. మెగాస్టార్ చిరంజీవిపై మాజీమంత్రులు కొడాలి నాని, పేర్ని నాని మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, బొత్స సత్యనారాయణ, ఆర్‌కే రోజాల విమర్శలకు టీడీపీ నేతలు పోటీ పడి మరీ కౌంటర్లు ఇస్తున్నారు. దీంతో మెగాస్టార్ చిరంజీవిని తమ వాడిగా ముద్ర వేయించుకునేందుకు..వైసీపీకి దూరం చేసేందుకు టీడీపీ కుట్రలు చేస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. మె?త్తానికి ఏపీ రాజకీయం మెగాస్టార్ చుట్టూ తిరుగుతుండటం...ఎప్పుడు ఎలాంటి మలుపులకు దారి తీస్తుందో అన్న ఉత్కంఠ నెలకొంది.కానీ టీడీపీ నేతలు పోటీపడి మరీ విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది.ఇకపోతే మెగాస్టార్ చిరంజీవిపై వైసీపీ నేతల విమర్శలను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. ప్రభుత్వానికి హితవు పలికితే వాటిని స్వాగతించాలి కానీ ఇష్టం వచ్చినట్లు వ్యక్తిగత విమర్శలు చేస్తారా అని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంపై ఎవరూ విమర్శలు చేయకూడాదా..? ఇదేమైనా నియంత పాలనా అని చంద్రబాబు నాయుడు నిలదీశారు. మరోవైపు నారా లోకేశ్ సైతం స్పందించారు. చిరంజీవి నిజాలు మాట్లాడితే వైసీపీ వాళ్లు రోడ్లపైకి వచ్చి వీరంగం ఆడుతున్నారంటూ ధ్వజమెత్తారు. సినిమా పరిశ్రమపై రాజకీయాలు చేయొద్దనటం కూడా నేరమే అని ప్రశ్నించారు,జరిగిందే సినిమాలో చూపించినందుకు విమర్శలు చేస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తనను, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను విమర్శిస్తూ కట్టుకథలతో సినిమాలు తీసినప్పుడు ఈ వైసీపీ వాళ్లకు విలువలు గుర్తుకు రాలేదా అని లోకేశ్ నిలదీశారు.ఇదిలా ఉంటే మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు సైతం చిరంజీవి వ్యాఖ్యలకు మద్దతు పలికారు. సాధారణంగా విమర్శలకు, వివాదాలకు దూరంగా ఉండే చిరంజీవి వంటి వారికి కూడా ఇబ్బంది కలిగి అలా మాట్లాడారంటే రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అర్థం చేసుకోవచ్చునని గంటా శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. చిరంజీవి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని ఆయన వాస్తవాలే మాట్లాడారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు అంతే కదా అని చెప్పుకొచ్చారు. చిరంజీవి చెప్పిన వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి వైపు దృష్టి సారించకుండా పట్టుమని పది నిముషాలు తమ శాఖలు గురించి మాట్లాడలేని మంత్రులందరూ మీడియా ముందుకు వచ్చి అదేదో బ్రహ్మాండం బద్దలైనట్టు ఏదేదో ఆయన గురుంచి మాట్లాడటం సరికాదు అని గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు సైతం చిరంజీవికి మద్దతుగా నిలిచారు. ఇలా మెగాస్టార్ చిరంజీవికి మద్దతుగా టీడీపీ సభ్యులు అండగా నిలవడంతో రాజకీయ వర్గాల్లో మరో సరికొత్త చర్చకు తెరలేపినట్లైంది.

# 50 లోపు క్రిందకు వచ్చేసిన టమాట



తిరుపతి, ఆగస్టు 11, వినియోగదారులను ఠారెత్తించి రైతుల పంట పండించిన టమోటా ధరలు తగ్గుముఖం పట్టాయి. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డులో టమాటా ధరలు తగ్గుముఖం పట్టాయి.- గత నాలుగు రోజులుగా మార్కెట్‌కు దిగుబడి స్వల్పంగా పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. బుధవారం వరకు అత్యధికంగా కిలో టమాటా రూ.100 వరకు ఉంది. గురువారం ఈ ధరలు ఒక్కసారిగా తగ్గాయి. ఏ గ్రేడ్ కిలో టమాటా రూ.50 నుంచి రూ.64 వరకు అమ్ముతున్నారు. తక్కువ గ్రేడ్ టమాటాలు ఇంకా తక్కువ ధరకు అమ్ముడవుతున్నాయి. ఏపీలోనే కాకుండా దేశ వ్యాప్తంగా టమాటా ధరలు తగ్గు ముఖంపట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలోని మండీల్లో కిలో రూ.యాభైకే అమ్ముకున్నారు. గత వారం వరకు ఢిల్లీలో టమాట కిలో రూ.180 నుంచి 200 వరకు విక్రయించారు. టమాటా ధర రూ.50తగ్గడంతో ఒక్కసారిగా మార్కెట్‌లో టమాట కొనుగోలుదారుల సంఖ్య పెరిగింది. టమాటా ధరలు తగ్గడానికి కారణం ప్రస్తుతం వర్షం తగ్గడమేనని భావిస్తున్నారు. అందుకే హిమాచల్‌ప్రదేశ్ నుంచి రోజూ సరిపడా టమాటాలు సరఫరా అవుతున్నాయి. కర్నాటకలోనూ వర్షాలు ఆగిపోయాయి. దీంతో బెంగళూరు నుంచి కూడా టమాటా మండీలకు చేరుతోంది. టమాట రాక రాను రాను పెరగడంతో రూ.5కి తగ్గింది. టమోటా ధరలు ఎక్కువగా ఉన్న సమయంలో కేంద్రం, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ ధరలకు టమోటా అమ్మకాలకు ప్రయత్నించారు. కానీ, ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కౌంటర్లు సామాన్యులను ఏ మాత్రం సరిపోలేదు.వర్షాలు తగ్గటం, మార్కెట్ కు పెద్ద మొత్తంలో టమోటా రావటంతో ధరలు తగ్గు ముఖం పట్టాయి. హైదరాబాద్‌కు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచే అధికంగా టమాట వస్తోంది. తెలంగాణలోని హైదరాబాద్‌తో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లోని జిల్లాల నుంచి కూడా టమాట ఎక్కువగానే వస్తోంది.ఇటీవలి కాలంలో టమాటా ధరలు కొండెక్కడంతో.. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కొందరు రైతులైతే ఎప్పుడూ లేని స్థాయిలో టమాటా ధరలు పెరగడంతో కోటీశ్వరులు కూడా అయ్యారు. ఒకానొక సందర్భంలో రూ.1, రూ. 2లు అమ్మిన రోజులు కూడా ఉన్నాయి. కనీస పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో తమ పంటను రోడ్డుమీదే పారబోయడం కూడా చూశాం. అలాంటిది ఈ సారి ఇంత ధర పలకడంతో రైతులు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుతం ఈ ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. రానున్న రోజుల్లో ఇంకా తగ్గుతాయని కూడా అంచనా వేస్తున్నారు. దీంతో మళ్లీ ఆందోళన మొదలైందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సత్తెనపల్లిలో చల్లారిన టీడీపీ పంచాయితీ

గుంటూరు, ఆగస్టు 11, సత్తెనపల్లి తెలుగు దేశం రాజకీయం కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తోంది. కన్నా లక్ష్మినారాయణకు బాధ్యతలు అప్పగించటాన్ని వ్యతిరేకించిన కొడెల శివరాం లోకేష్ సమక్షంలో కన్నా తో కలసి పాదయాత్రలో పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర సత్తెనపల్లి నియోజకవర్గానికి చేరింది. పాదయాత్రలోనే పార్టీ పరంగా ఆయా నియోజకవర్గాల్లో నేతల మధ్య ఉన్న గొడవలు వర్గపోరు వంటి అంశాలను లోకేష్ సర్దుబాటు చేస్తున్నారు. అందులో భాగంగానే సత్తెనపల్లిలో కూడా కన్నా, శివరాం మధ్య సయోధ్య కుదిర్చారు. కన్నా లక్ష్మి నారాయణకు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించటం పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయిన కోడెల శివరాం ఆ తరువాత పార్టీ అధినాయకత్వానికి కూడ వ్యతికేకంగా మాట్లాడారు. కన్నాకు నియోజకవర్గ ఇంచార్జ్ గా ఇవ్వటం కోడెల కుటుంబానికి అన్యాయం చేశారని కూడా ఆరోపించారు. చంద్రబాబు అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. కోడెల శివరాం సొంతంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇలాంటి సమయంలో పాదయాత్ర సత్తెనపల్లిలో అడుగు పెట్టే సరికి కోడెల శివరాం మనసు మార్చుకున్నారు. లోకేష్ పాదయాత్రలో కన్నా లక్ష్మినారాయణ, కోడెల శివరాం కలసి నడవటంతో పార్టీ నాయకులు అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణకు అధినేత చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారు. అనుభవజ్ఞుడైన నేత కావడం.. ఓ ప్రధాన సామాజికవర్గం కలసి వచ్చే అవకాశాలు ఉండటంతో కన్నాకు మంచి ప్రాధాన్యం లభిస్తోంది. అందులో భాగంగానే కన్నా కు సత్తెనపల్లి నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. మాజీ స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు కుమారుడు కోడెల శివరాం తీవ్ర అభ్యంతరం తెలిపారు. కోడెల శివప్రసాదరావు పార్టీ కోసం నిరంతరం పనిచేశారని, అలాంటి వ్యక్తి కుటుంబాన్ని కాదని ఆయన వారసుడిగా ఉన్న తనను పక్కన పెట్టి, బయట వ్యక్తులను తీసుకువచ్చి సత్తెపల్లిలో భాద్యతలు అప్పగించటం ఎంటని బహిరంగంగానే ప్రశ్నించటం సంచలనం అయ్యింది.. ఈ నేపధ్యంలో లోకేష్ పాదయాత్రలో ఇరువురు నేతలను కలుపుకొని లోకేష్ చేతులో చేతులు వేసుకొని నడటం తో వివాదం సర్దుమణిగిందని పార్టి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడున్న రాజకీయ పరిస్దితుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావటం చాలా అవసరమని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కార్యక్రమాలపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. ఇప్పటికే తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్ట్ ల యాత్ర పేరుతో రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఇక పార్టీలో యువ నాయకుడిగా ఉన్న నారా లోకేష్ 4వేల కిలోమీటర్ల పాదయాత్ర టార్గెట్ గా యువ గళం పేరుతో దూసుకుపోతున్నారు. ఇలా పార్టీ కార్యకలాపాలు, ప్రజల్లోకి వెళ్లేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి వాడుకునేందుకు నాయకత్వం ప్లాన్ ను వేస్తోంది. పార్టీ విభేదాలు లేకుండా చేసేందుకు లోకేష్ ప్రయత్నిస్తున్నారు.

# కిం కర్తవ్యం...

**అనుచరులతో రాధా వరుస మంతనాలు**

విజయవాడ, ఆగస్టు 11, విజయవాడ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా పేరున్న వంగవీటి రాధాకృష్ణ వచ్చే ఎన్నికల్లో ఏం చేయాలన్నదానిపై చర్చించేందుకు అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వంగవీటి మోహన రంగా వారసుడిగా, కాపు సామాజిక వర్గంతో పాటుగా ఇతర కులాల్లో కూడా వంగవీటి రాధాకు మంచి గుర్తింపు ఉంది. ఇప్పుడు ఎన్నికల సీజన్ మెదలు కావటంతో ఆయన ఎక్కడ నుండి పోటీ చేస్తారనే విషయాలు పై అందరిని ఆకర్షిస్తుంది.గత ఎన్నికలకు ముందు వైసీపీలోనే ఉన్న జగన్మోహన్ రెడ్డి అవమానిస్తున్నారని వైసీపీ నుంచి బయటకు వచ్చి టీడీపీలో చేరారు. కానీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఆయన పోటీ చేసే స్దానం ఏది అనే సందేహం అటు పార్టీ నాయకుల్లో ఇటు వంగవీటి రాధా అనుచరుల్లో కూడా ఉంది. తెలుగు దేశం పార్టీలో కంటిన్యూ అవుతున్న వంగవీటి రాదా రాజకీయ భవితవ్యం పై ఎప్పటికప్పుడు హాట్ ప్రచారాలు జరుగుతునే ఉన్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్నందున ఏ స్థానంలో పోటీ చేయాలో .. టీడీపీ హైకమాండ్ కూడా ఆయనకు సంకేతాలుపంపుతున్నట్లుగా తెలుస్తోంది. వంగవీటి రాధాకృష్ణను ఎంపీగా పోటీ చేయించాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఓ నిర్ణయానికి వచ్చారని చెబుతుననారు. ఇందుకు కారణాలు చాలానే ఉన్నాయంటున్నారు. వంగవీటి రాధా కు విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల్లో ఫాలోయింగ్ ఉంది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు వంగవీటి రాధా ఇష్టపడే వారు. అయితే అక్కడ తెలుగు దేశం నుండి బోండా ఉమా ఇప్పటికే పాతుకుపోయారు. ఆయన్ను కాదని వంగవీటి రాధాను పోటీకి దింపే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. వంగవీటి రాధా కు కూడా బోండా ఉమా ను కాదని పోటీచేసే ఆలోచన లేదని అంటున్నారు. ఇక విజయవాడ లోని తూర్పు నియోజకవర్గంలో ఇదే పరిస్దితి ఉంది. అయితే తూర్పు లో పోటీ చేసేందుకు రాధా గతంలోనే విముఖుత వ్యక్తం చేశారు. విజయవాడ పశ్చిమంలో ఇప్పటికే జనసేనకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వటంతో పొత్తులో భాగంగా ఆ స్థానం జనసేనకు వెళ్తుందని భావిస్తున్నారు. మచిలీపట్టణం పార్లమెంట్ స్దానం నుంచి వంగవీటి రాధాను పోటీ చేసేందుకు చర్చలు జరుపుతున్నారని టీడీపీ నేతలు చెబుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో వంగవీటి రాధా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వంగవీటి రాధా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసేందుకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కోరగా అక్కడ మల్లాది విష్ణు ఉండటంతో జగన్ అందుకు అంగీకరించ లేదు. దీంతో మచిలీపట్టణం పార్లమెంట్ స్దానం నుండి పోటీ చేసేందుకు వంగవీటి రాధకు అప్పట్లోనే జగన్ ఆఫర్ ఇచ్చారు. అయితే అందుకు రాధా ససేమిరా అన్నారని చెబుతారు. అదే సమయంలో రాధాకు పార్టీ నుండి సహయ నిరాకరణకు గురికావటం తో పార్టిలో ఇమడలేక బయటకు వస్తున్నట్లుగా రాధా ప్రకటించారు. ఇది సంచలనం అయ్యింది. అప్పటికే అధికారంలో ఉన్న తెలుగుదేశం రాధాను తమ పార్టీలోకి చేర్చుకోవడంలో తీసుకురావటంలో సక్సెస్ అయ్యారు. పోటీ చేయడానికి అడిగిన సీటు ఇవ్వకపోతే ఆయన జనసేనలో చేరే అవకాశం ఉందన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే ఇలాంటి ప్రచారాలు చాలా కాలంగా జరుగుతున్నాయి.

# పొలిటికల్ కాంట్రవర్సీలో వాలంటీర్లు..

నెల్లూరు, ఆగస్టు 11, వాలంటరీ వ్యవస్థ గతంలో ఎన్నడూ లేనంతగా ఇటీవల పొలిటికల్ చర్చనీయాంశంగా మారారు. రాష్ట్రంలో వాలంటీర్ ద్వారా సేకరించబడుతున్న సమాచారం దుర్వినియోగం అవుతుందంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత వివాదాస్పదంగా మారాయి. మరీ ముఖ్యంగా ఈ సమాచారంతో ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుందంటూ మాట్లాడటంతో వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఇక వాలంటీర్లు చట్టాన్ని తీసుకుంటున్న ఘటనలు అప్పటినుంచి న్యూస్ లో ప్రధాన్యతను సంతరించుకుంటున్నాయి. ఇక తాజాగా కొయ్యలగూడెం, పరింపూడి2 సచివాలయం పరిధిలో కొట్రా నాగమణి అనే మహిళ ఖాతాలో రూ. 1.70లక్షలు మాయం అయ్యాయి. వీటిని వాలంటీర్ స్వాహ్ చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నోడల్ అధికారిని విచారణకు ఆదేశించారు. నోడల్ అధికారి రమణ, డి.ఎల్.డి.ఓ రాజుతో కలసి విచారణలో భాగంగా బాధిత మహిళ నాగమణి నుంచి వివరాలు సేకరించారు. కొట్ర నాగమణి బ్యాంక్ ఖాతా నుండి నగదు స్వహ్ చేశారని నిర్ధారించారు. అయినపర్తి వినయ్, వెత్సా పవన్ కుమార్ అనే వాలంటీర్లను జీఓ నంబర్ 4 ను అనుసరించి, విధులు నుండి తొలగించారు. కేసు త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసు వారిని ఆదేశించారు. ఇది వక్రమార్గాలు అనుసరిస్తున్న కొందరు వాలంటీర్ల వ్యవహారంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా వైసిపి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ను నియమిస్తూ వారి పరిధిలోని ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకునీ, తక్షణమే పరిష్కారం చూపే విధంగా వాలంటీర్ వ్యవస్థ పని చేస్తుంది. ఈ క్రమంలో ఇపుడు వాలంటీర్లను ఓ ఫోన్ నెంబర్ వెంటాడుతుంది. ఆ నెంబర్ నుంచి ఫోన్ వస్తే వాలంటీర్లు భయపడుతున్నారు. లిఫ్ట్ చేయాలా లేదా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఫోన్ నంబర్ నుండి వాలంటీర్లకు ఫోన్ చేస్తున్నారు. మేము సెక్రటేరియట్ నుంచి కాల్ చేస్తున్నామని వాలంటీలను నమ్మిస్తున్నారు. ప్రస్తుతం సంక్షేమ పథకాల వివరాలు, అదేవిధంగా లబ్ధిదారుల వివరాలు వాలంటీర్లను అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం లబ్ధిదారులకు ఫోన్ చేసి కాన్ఫరెన్స్ పెట్టమని చెప్తున్నారు. అది నమ్మిన వాలంటీర్లు లబ్ధిదారులతో కాన్ఫరెన్స్ కలిపి మాట్లాడిస్తున్నారు. అయితే వారు కాల్‌లో ఉండగానే డీటెయిల్స్ అడిగి మీ నెంబర్‌కి ఒక ఓటిపి వస్తుంది అది చెప్పమని అడుగుతున్నారు. అయితే విషయం తెలియని వాలంటీర్లు, లబ్ధిదారులు వారి చెప్పినట్టే చేస్తూ ఓటిపిని వారికి ఇచ్చేస్తున్నారు. వివరాలు తీసుకున్న వారి బ్యాంక్ అకౌంట్ ను హ్యాక్ చేసి అకౌంట్లో డబ్బులు దోచుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ఫోన్ కాల్ అలజడి వాలంటీర్లలో గుబులు పుట్టిస్తుంది. ఆ నెంబర్ నుంచి ఫోన్ వస్తే లిఫ్ట్ చేయవద్దని వారి వారి వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ లు షేర్ చేసుకుంటున్నారు. అలాగే వారి లబ్ధిదారులకు సైతం ఎవరైనా ఫోన్ చేసి వివరాలు అడిగితే చెప్పవద్దని సూచిస్తున్నారు. కొందరు కేటుగాళ్లు వాలంటీర్లను అడ్డుపెట్టుకుని సెక్రటేరియట్ నుంచి ఫోన్ చేస్తున్నామని లబ్ధిదారుల వివరాలు తీసుకొని సైబర్ క్రైమ్ కు పాల్పడుతున్నారు. అయితే ఇలాంటి సైబర్ క్రైమ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు వాలంటీర్లు కోరుతున్నారు. మరోవైపు బ్యాంకులు, ఆర్‌బిఐ వంటి సంస్థలు ఓటిపి, పాస్ వర్డ్ ఎవ్వరికీ చెప్పవద్దని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా, సైబర్ నేరగాళ్లు మాత్రం రోజుకో కొత్త రూపంతో ప్రజల్ని దోచుకుంటున్నారు.

## వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ





పెద్దకడబూరు ఆగష్టు11: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని బాపుల దోడ్డి గ్రామంలో వైఎస్సార్ జగనన్న భు హక్కు భూ రక్ష కార్యక్రమం లో భాగంగా యాజమాన్య ఆస్తి ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకరంగా కొన్ని సంవత్సరాల నుండి సరిగా లేకపోవడం వలన ప్రజలు చాల ఇబ్బంది పడేవారు ఇప్పుడు ఎవరి అస్థి వారికి భద్రత కల్పించి పైస ఖర్చు లేకుండ ఎవరు అస్థి పత్రాలు వారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీడీఓ శ్రీనివాసరావు బాపుల దోడ్డి మరియు పీకలబేట్ట సర్పంచులు. ఎంపీటీసీ లు ఎంపిడివో గారు పంచాయతీ కార్యదర్శులు గ్రామ నాయకులు సచివాలయం స్టాఫ్ వాలంటీర్లు గ్రామస్తులు హాజరుకావడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు

## ఓటరు జాబితాను పరిశీలించిన టిడిపి నాయకులు



పెద్దకడబూరు ఆగష్టు12: ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో పోలింగ్ బూత్ నంబర్ 218 పరిధిలో బీఎల్వో ప్రకాష్ రెడ్డి ఓటరు పరిశీలన చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోయ కంబగిరి, టీడీపీ నేతలు ముక్కన్న, మునెప్ప, యంకన్న పాల్గొన్నారు.

## నా భూమి నా దేశం

### నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ :- మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ భారత 75 వసంతాలు పూర్తి చేసుకున్నందున గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అజాది కా అమృత్ మహోత్సవంలో నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నా భూమి నాదేశం నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమమును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు కార్యక్రమమును నంద్యాల పట్టణంలోని మునిసిపల్ కార్యలయంలో శనివారం అనగా :12-08-2023 ఉదయం 10:30 గంటలకు శిలా ఫలక ఆవిష్కరణ మరియు పంచప్రాణ ప్రతిజ్ఞ, వసుదకు వందనం కార్యక్రమలు నిర్వహించి స్వాతంత్ర సమర యోధులను మరియు వారి కుటుంబ సభ్యులను సన్మాన కార్యక్రమం అదే విధంగా జెండా ఎగరవేసి వందనం సమర్పణ చేయుటకు జరుగుతోందని తెలిపారు .అదే రోజు 75 మొక్కలను వసుదకు వందనం కార్యక్రమము నందు మొక్కలను నాటటం జరుగుతున్నది. కావున ఈ కార్యక్రమునకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హజరై విజయవంతం చేయవలసినదిగా కోరారు.



## వినియోగదారులు తప్ప కుండా బిల్లు తీసుకోవాలి




నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ :- .నంద్యాల పట్టణములోని రామకృష్ణా డిగ్రీ కళాశాలలో శుక్రవారం పాఠశాలల వినియోగదారుల క్లబ్స్ ఉపాధ్యాయుల . సమావేశము జరిగింది . నంద్యాల జిల్లా పౌరసరఫరాలశాఖ, జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్ . వెంకట్రాముడు పాల్గొన్నారు. జిల్లా వినియో దారుల అధ్యక్షులు న్యాయవాది సయ్యద్ అమీరిభాష గారి అధ్యక్ష తనతో జరిగింది. ఈ కార్యక్రమాని అతిధులుగా జిల్లా పౌర సరఫరాల అధికారి రవి బాబు , డిప్యూటీ తహశీల్దారు ప్రసాద రావు. విద్యాశాఖ సమన్వయ కర్త కె వి . సుబ్బారెడ్డి ఎమ్ ఈఓ , నాగేంద్ర , సంజీవరెడ్డి, సత్యబాబు పాల్గొన్నారు. డీ ఎస్ ఓ. వెంకట్రాముడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ఒక కన్స్యూమర్ క్లబ్ ఏర్పాటు చేయవలెనని ఈ క్లబ్లో 60 మంది 8 మరియు 9 వ తరగతి విద్యార్థులు సభ్యులుగా ఉండవలెనని వీరిని వినియోగదారుల విద్య ను అందించవలెనని కోరినారు. నంద్యాల జిల్లాలో 308 పాఠశాలల వినియోగదారుల క్లబ్స్ ఎర్పడినట్లు తెలియజేసారు . సభాద్యక్షులు అమీర్ మాట్లాడుతూ వస్తువులు, సేవలు పొందిన ప్రతి ఒక్కరూ బిల్లు తీసుకొనవలెనని కోరారు. మిగతావక్తలు వినియోగదారుల హక్కులు బాధ్యతల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమములో 308 మంది పాఠశాలల వినియోగదారుల క్లబ్స్ టీచర్ సైడ్స్ , పాఠశాల ప్రతినిధులు సీఐ . రామకృష్ణ, మరియదాస్ వాసులు, రాజులు . విజయ్ శీను పాల్గొన్నారు.

## వైఎస్సార్ సున్నా వడ్డీ జిల్లాలో 36,626 సంఘాలకు రూ.48.95 కోట్లు విడుదల



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ :-స్వయం సహాయక సంఘ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచడం కోసం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, జనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక ద్వారా వరుసగా నాలుగో ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం లబ్ది మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డిమాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ప్రగతి కోసం.. సున్నా వడ్డీ లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి, రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా పట్టణం, గ్రామీణంలో ఉన్న 36,626 స్వయం సహాయక సంఘాలకు గాను "సున్నా వడ్డీ" సాయం మొత్తం రూ. 48.95 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళ బాగుంటేనే ఇల్లు బాగుంటుందని తద్వారా గ్రామం, రాష్ట్రం, సమాజం బాగుంటుందని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి 90 శాతం పథకాలు మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. గ్రూపులో ఉన్న మహిళా సభ్యులు చిన్న చిన్న వ్యాపారం చేస్తూ పెద్ద, పెద్ద వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ బ్యాంకుల నుండి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్కచెల్లెమ్మల మీద ఏ మాత్రం వడ్డీ భారం పడకుండా, ప్రభుత్వమే వారి తరఫున వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద ఆ భారాన్ని భరిస్తుందన్నారు. అనంతరం వరుసగా నాలుగో ఏడాది సంబంధించి "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం క్రింద జిల్లాలోని పట్టణ, గ్రామీణ పరిధిలో 36,626 సంఘాలకు గాను మంజూరయిన రూ. 48.95 కోట్ల మొత్తాన్ని లబ్దిదారులకు మెగా చెక్కు రూపంలో అందించారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగదు-

### మాజీ శాసనసభ్యులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి.



ఎమ్మిగనూరు ఆగస్టు 11 విభారె న్యూస్.గురువారం నాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి స్థానిక పట్టణంలోని తన స్వగృహంలో పత్రికా సమావేశం నిర్వహించి స్థానిక వైసిపి శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మిగనూరు వైసిపి శాసన సభ్యులు చెన్నాకేశవ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏమైనా పుడంగ్యా అని వ్యాఖ్యానించడాన్ని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. అవును అనునిత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కొరకు అనునిత్యం రాజీలేని పోరాటం చేస్తున్న పుడంగే మా చంద్రబాబు నాయుడు కాదా అని పేర్కొన్నారు. గతంలో టిడిపి హయాంలో కర్నూలు పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలి అనే ఉద్దేశ్యంతో ఆర్డీఎస్ ప్రాజెక్టు కోసం సుమారు 1980 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే తీరా అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వ మంత్రులు, శాసన సభ్యులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం కేవలం పేపర్ మాత్రమే మంజూరు చేశారు అని చెప్పిన మీరు రివర్స్ టెండర్ పిలిచింది మీరు మీ వైసిపి ప్రభుత్వం కాదా అని సూటిగా ప్రశ్నించారు. మేము తెచ్చింది పేపర్ మాత్రమే అయితే దాన్ని రివర్స్ టెండర్ ఎందుకు పిలిచారు అని పేర్కొన్నారు. మేము మంజూరు చేసిన ఆర్ డి ఎస్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి చేతకాక పైగా ఈ ప్రాజెక్టు కేసీఆర్ పరిధిలో ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. మీకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా లేక కెసిఆర్ నా చెన్నాకేశవ రెడ్డి అని సూటిగా ప్రశ్నించారు. పైగా చంద్రబాబు నాయుడు వయసు గురించి మీరు మాట్లాడుతుంటే విడ్డురంగా ఉందని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం అయినా ప్రాజెక్టులను కట్టడం చూసాము కానీ ఈ వైసిపి ప్రభుత్వం నందవరం మండలంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టు చిలకలడోన ప్రాజెక్టుకు నీరు ఎక్కువ అయి పరిసర పొలాలు నీటమునుగుతున్నాయి అని చెప్పి ప్రాజెక్టు కడగొమ్మును పగలగొట్టడం ఏంటీ అని ప్రశ్నించారు. ఒక వేళ నిజంగా పంటలు నీట మునుగుతుంటే రైతులకు నష్టపరిహారం అందించాలి తప్ప ప్రాజెక్టులు కూల్చడం ఏంటి అని పేర్కొన్నారు. నేటి నుండి గోనెగండ్ల మండలంలో భవిషత్తుకు గ్యారంటీ కార్యక్రమాలతో పాటు పల్లెనిద్రలు కార్యక్రమాలు మొదలు పెడుతున్నామని, ఈ కార్యక్రమాలలో వైసిపి పార్టీ అసమర్థత గురించి పల్లె పల్లెన వివరిస్తామని పేర్కొన్నారు. ఆర్డీఎస్ ప్రాజెక్టు పూర్తి కోసం ఢిల్లీ స్థాయిలో యుద్ధప్రాతిపదికన త్వరలో పోరాటం మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. పార్టీలకు అతీతంగా ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించి ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలకు, రైతులకు త్రాగు, సాగు నీరు అందించడానికి తెలుగుదేశం పార్టీ తరపున ఎప్పుడు ముందుంటామని ఆర్డీఎస్ ప్రాజెక్టు గురించి మరియు ఈ ప్రాజెక్టు పూర్తయితే జరిగే మేలు గురించి తెలుసుకోవాలని సూచించారు.

## వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని ప్రారంభించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.

ఎమ్మిగనూరు ఆగష్టు 11 విభారె న్యూస్.మండల ఆఫీసు పక్కన భవనంలో నందవరం మండలం వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా నాలుగో ఏడాది, వైయస్ఆర్ సున్నా వడ్డీ (మహిళలు) రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల 9.48లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలకు ?1,353.76 కోట్ల వడ్డీని రీయింబర్స్ చేస్తూ నేడు అమలాపురంలో బటన్ నొక్కి నేరుగా సీఎం వైయస్ జగన్ జమ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు,ఎంపీపీ, మున్సిపల్ వైస్ చైర్మన్, సర్పంచ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం బటన్ నొక్కినా కూడా రైతుకు అందని నష్టపరిహారం

పెద్దకడుబూరు ఆగస్ట్11: ౧( విభారె న్యూస్) పెద్దక డుబూరు మండల కేంద్రంలోని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత నెల జూలై 8 వ తారీకున అంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పుట్టినరోజు ని పురస్కరించుకుని రైతు దినోత్సవము గా ప్రకటించి రైతులకు ఉ చిత పంటల బీమా నష్టపరిహారమును రైతులు అకౌంట్లో వేస్తున్నట్లు బటన్ నొక్కినారని, అయితే నెల దాటినా ఇప్పటికి రైతుల అకౌంట్లో పూర్తిస్థాయిలో నష్టపరిహారం జమ కాలేదని మండిపడ్డారు. గత సంవత్సరంలో ఐటన్ నొక్కిన అమౌంట్ కూడా ఇప్పటివరకు ప్రజలకు చాలామందికి అందలేదని, అయిన ఆయన బటన్ నొక్కుతూనే ఉ ఉన్నారని ఎద్దేవా చేశారు. కానీ రైతులకు అయితే ఏమాత్రం లబ్ది చేకూరడం లేదనీ, ఈ బటన్ నొక్కడం అనేది ఒక బూటకము మండిపడ్డారు. రోజు బటన్ నొక్కుతునే వున్నారు గానీ ప్రజలకు ఏమాత్రం లబ్ధి రావడం లేదు. ప్రజల పీక నొక్కుతున్నారు తప్ప ఈ బట్టన్ నొక్కడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేదని అన్నారు. ఇప్పటికైనా బటన్ నొక్కి ప్రజలను మోసం చేయుడంమాని, రాష్ట్రన్ని అభివృద్ధిపథంలో నడపాలని కోరారు.

## షైన్ నూతన ఆసుపత్రి ప్రారంభం



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ :-నంద్యాల కరెంట్ ఆఫీస్ సమీపంలో ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, అత్యవసర చికిత్స నిపుణురాలు డాక్టర్ కిరణ్మయి, ఇంటెన్సివ్ కేర్ వైద్యులు డాక్టర్ దిలీప్ కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన షైన్ ఛాతి మరియు అత్యవసర చికిత్స ఆసుపత్రిని శు క్రవారం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ ప్రారంభించారు. ఆసుపత్రిలోని ఐసీయూ, జనరల్ వార్డు, ఎక్స్ రే విభాగం, లేబరేటరీ, ఓపిడి విభాగాలను ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా, కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ కార్యవర్గ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఊపిరితిత్తుల ప్రత్యేక చికిత్స విభాగం, దానితోపాటు అన్ని రకాల అత్యవసర చికిత్సల విభాగాలతో వెంటిలేటర్లు, మానిటర్లు, ఏర్పాటు చేసి ఆసుపత్రి నెలకొల్పామని దీని ద్వారా 24 గంటలు అత్యవసర వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో అన్ని రకాల స్పెషలిస్ట్ ,సూపర్ స్పెషలిస్ట్, అత్యవసర చికిత్స సంబంధించినటువంటి పూర్తిస్థాయి వసతులతో ఆసుపత్రులు ఇటీవల కాలంలో ఏర్పాటు కావడం తో నంద్యాల చుట్టుపక్కల ప్రజలు గతంలో లాగా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈరోజు నంద్యాలలోనే అన్ని రకాల చికిత్సలకు సంబంధించిన సదుపాయాలు ఏర్పడడం హర్షనీయమని అన్నారు. డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిరణ్మయి షైన్ ఆసుపత్రి ద్వారా నంద్యాల ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వైద్యులు డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ వసుధ డాక్టర్ నర్మదా డాక్టర్ మాధవి డాక్టర్ రాణీ ప్రమీల డాక్టర్ ధనలక్ష్మి డాక్టర్ అరుణ్ ప్రసాద్ డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొని ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు

## కిరాణాదుకాణం అగ్నికి ఆహుతి



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 11 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో సాయిబాబా నగర్ యందు .శుక్రవారం తెల్లవారు జామున కిరాణాదుకాణం అగ్ని ప్రమాదం సంభవించింది. కె. చంద్ర మౌళి గత పది సంవత్సరాల నుంచి సాయిబాబా నగర్ నందుకిరాణా వ్యాపారం నిర్వహిస్తున్నారు . షాపులో షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వలన పూర్తిగా కాలిపోయిందని బాధితుడు తెలిపారు. దాదాపుగా 20 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ శాసనస భ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులను చూసి బాధితులను ఓదార్చి జరిగిన సంఘటనను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంతవరకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని బాధితుడిని ఓదార్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190